విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



దుప్పిని వేటాడి చంపిన వారిపై కేసు నమోదు

విశాలాంధ్ర- ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని సీతారాంపురం మండలం లోని దేవమ్మ చెరువు గ్రామ సమీపానగల సిద్దేశ్వరం అటవీ ప్రాంతంలో దుప్పిని వేటాడి చంపిన పలువురి పై కేసు నమోదు చేసినట్లు ఉదయగిరి అటవీ శాఖ రేంజ్ అధికారి ఉమా మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఆయన మంగళవారం విలేకరులకు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం రాత్రి సిద్దేశ్వరం అడవులలోని చాకిరేవు డొంక వాగు వద్ద పలువురు అడవి దుప్పిని చంపి భాగాలు పెట్టు కునేందుకు పంపకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుటా హుటిన తమ సిబ్బంది తోఘటనా ప్రదేశంపై దాడి చేయగా ఆ ప్రాంతంలో నిర్జీవమై పడి ఉన్న దుప్పిని వదిలి నిందితులు పరారయ్యారని, వారిలోనిందితులుగా కొనిశెట్టి మురళి, గోపి నరసింహులు, భూమయ్య గారి రమేష్, యామన బోయిన గురవయ్య, కటారి లక్ష్మయ్యలుగా గుర్తించి వారిపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. ప్రభుత్వ పశువైద్యాధికారి చేత పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టామని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రెవెన్యూ శాఖలో అవినీతి అక్రమాలు అరికట్టాలి

అఖిలపక్ష రైతు సంఘాలు డిమాండు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: రెవెన్యూ శాఖలో అవినీతిని అరికట్టి రైతులకు ఇబ్బంది కలగ కుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకో వాలని సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష రైతు సంఘా ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాళ్లపాడు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాకుమాను మాధవరావు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతు రెవెన్యూ సమస్యలతో కృంగిపోతు న్నాడ న్నారు. కొంతమంది రెవెన్యూ అధికారుల అవినీతి అక్రమాలతో రైతులు తమ సమస్యలు దీర్ఘకా లం పరిష్కారం కాక లబోదిబో మంటున్నారన్నారు. శ్యా మీరపాలెం విఆర్ఓ బి మల్లేశ్వరి ఒక రైతు దగ్గర నుండి రీ సర్వేలో భూమిని నమోదు చేయ దానికి నగదు తీసుకొని రైతును ఆఫీసు చుట్టు తిప్పు కోవడంతో సబ్ కలెక్టర్ కిఫిర్యాదు చేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆయన తెలిపారు. కందుకూరు రెవిన్యూ డివిజన్ లో రైతు సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య, నియోజక వర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య, కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, వైసిపి నాయ కులు పులిచెర్ల సుబ్బారెడ్డి, కె వెంకటప్ప నాయుడు, టీడీపీ నాయకులు బొల్లినేని నాగేశ్వరరావు, నల్లమోతు శ్రీహరి, బిజెపి నాయకులు జే రాఘవు లు, కాంగ్రెస్ నాయకులు చిత్తరబోయిన నరేష్, రైతు నాయకులు నంబూరి సుధాకర్, షేక్ జిలాని, కూలి సంఘం నాయకులు ఎం సుభాన్, రైతులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్, తిక్కనప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కుర్మానాథ్, డిఆర్ఓ వెంకటనా రాయణ మ్మ తో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయం లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందిం చాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణజరిపి తగిన చర్యలు తీసు కోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్ర మం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించా లన్నారు. ప్రతి అర్జీ పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉందని, అర్జీదారులు కూడా ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలన్నారు. వి. గాయత్రి అనే దివ్యంగురాలికి బ్యాక్ లాక్ ఖాళీల భర్తీ కింద నియామక పత్రాన్ని కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో డిపివో సుస్మిత, డిఆర్డిఏ, ఐసిడిఎస్ పిడిలు కె. సాంబశివారెడ్డి, హేనా సుజన్ , డిఎంహెచ్వో పెంచలయ్య, డిఎస్ఓ వెంకటేశ్వ ర్లు, డిఇవో గంగా భవాని, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, సాంఘిక సంక్షేమ అధికారి రమేష్,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, హనుమాన ప్రసాద్, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలించిన మండల కన్వీనర్

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి పంచాయతీ పరిధిలోని గమల పాలెం రోడ్డు అభివృద్ధి పనులను జలదంకి మండల వైసిపి కన్వీనర్ చేవూరి జనార్ధన్ రెడ్డి, మండల సచి వాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇంది రమ్మలు పరిశీలించారు. ఈ రోడ్డు విషయం మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డిల దృష్టికి తీసుకెళ్లడంతో తొలితిగతిన సిసి రోడ్డు నిర్మించాలని సూచించారు అన్నారు. ఈ క్రమంలోనే పనులు ప్రారం భించామని కన్వీనర్ చెప్పారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ చలంచర్ల అనురాధ, నాయకులు గండు కృష్ణారెడ్డి, పసుపులేటి ప్రసాద్, ఒంటేరు చిన్న లక్ష్మీ నరసారెడ్డి పా ల్గొన్నారు.

పుంగనూరులో పోలీసులపై దాడులు చంద్రబాబు కుట్రే: వైసీపీ

విశాలాంధ్ర- నెల్లూరు : కొండాపురం, మండలం పుంగనూ రులో పోలీసులపై జరిగిన దాడులు చంద్రబాబు కుట్రేనని కొండాపురం మండలం వైసీపీ కన్వీనర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. పోలీసులపై దాడులకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబు అని, హింసను ప్రోత్సహిం చడం ఆయన నైజం అన్నారు. పుంగనూరులో జరిగిన దాడులే ఇందుకు నిదర్శనం అన్నారు. పోలీస్ కానిస్టేబుల్ కొడుకునని చెప్పుకునే పవన్ కళ్యాణ్ పుంగనూరులో పోలీసులపై టిడిపి రౌడీ మూకలు దాడి చేస్తే ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. పోలీసులు పై దాడులు గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడకుండా చంద్రబాబుకి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అన్నారు. సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్ళుగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, అయితే ఎల్లో మీడియా, ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎవరెన్ని ఆరోపణలు చేసినా ప్రజల మద్దతు వైయస్ జగన్ మోహన్ రెడ్డికే ఉందన్నారు. పార్టీల కతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, 200 మంది వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

విశాలాంధ్ర- లింగసముద్రం: మండల పరిధిలోని మొగిలిచర్ల గ్రామ సమీపంలో గల దత్తాత్రేయ స్వామి మం ది రం సమీపంలో మన్నే రు వాగు నుండి ఎ లాంటి అనుమతులు లే కుం డా ఇసుక తరలి స్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ ఆవుల వెంకటేశ్వర్లుకు వచ్చిన పక్కా సమాచారంతో కాపు కాసి ట్రాక్టర్లను స్వాధీన పరుచుకొని డ్రైవర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషనుకు తరలించారు.

హై కోర్ట్ కేస్ పై విచారణ

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి ఎంపిడిఓ కార్యాలయం ఉపాధి హామీ (ఎం సి సి) నందు ఓ ఎస్ గా పనిచేస్తున్న చీర్ల రాజేశ్వరి 2020లో వెంకటగిరి కి డ్వామా వారు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ విషయం పై హైకోర్ట్ కి వెళ్లి స్టే తెచ్చుకున్నారు. హైకోర్ట్ ఉత్తర్వులు ప్రకారం నీటి యాజమాన్య సంస్థ ,కలువాయి ఎంపిడిఓ కార్యాలయం లో అందించి తిరిగి విధుల్లో కోసాగుతున్నారు. కానీ 2020 మే నెల నుంచి జీతం రాలేదు అని హైకోర్ట్ వారికి అప్పీల్ చేసుకోగా హైకోర్ట్ వారు నెల్లూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణని విచారణ చేసి నివేదిక ఇవ్వమని ఆదేశించారని విచారణ అధికారిగా నన్ను నియమించారని డి పి ఓ సుస్మిత రెడ్డి ఆమె తెలిపారు. అందుకు గాను సోమవారం రోజు విచారణ నిమిత్తం 20 మంది అప్పట్లో పని చేసిన ,ఎంపిడిఓలు , ఏ పి ఓలు , ఈ సిలు , టి ఎ లను విచారణ జరిగినట్లు తెలిపారు. ఈ నివేదిక కలెక్టర్ అందిస్తున్నట్లు డిపిఓ సుస్మిత రెడ్డి తెలిపారు.

ముగిసిన తల్లిపాలు వారోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 1 వతేది నుండి 7 వ తేది వరకు జరిగినతల్లిపాలవారోత్స వాలలో చివరి రోజైన సోమవా రం ముగింపు కార్యక్రమం ఐసి డిఎస్ సిడిపిఓ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. పో కురు పల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్ వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల ముగింపులో ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి, సునంద పాల్గొని, గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు తల్లిపాల గురిం చి తెలిపి సంపూర్ణ పౌష్టికాహార కిట్లను అందించారు. గో నుపల్లి సెక్టర్ లోని ఓబులాయ పల్లి అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చె న్ను పెంచల రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి వివరించి పౌష్టికాహారంను అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లు,గ్రా మస్తులు, ఓబులా య పల్లి, అకలివలస, గుండవోలు,ఏపూరు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీరులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర -ఉదయగిరి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం. మండలంలోని జీ చెరువుపల్లి, దాసరిపల్లి పంచాయతీల్లో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటరీ పోస్టులకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మల్లికార్జున మాట్లాడుతూ రెండు ఖాళీలకు నలుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నారు. ఇంటర్వ్యూలకు ముగ్గురు అభ్యర్థులు హాజరు కాగా ఇన్చార్జి ఎంపీడీవో ఈవోపీఆర్డీ నరసయ్యలు అభ్యర్థులు ధ్రువపత్రాలను పరిశీలించారు.

గద్దర్ మృతి పట్ల న్యూడెమోక్రసీ సంతాపం

విశాలాంధ్ర - కావలి : ప్రజా గాయకుడు, పాటను చిరునామాగా చేసుకున్న వాగ్గేయకారుడు గద్దర్ హైదరాబాద్ హాస్పిటల్ లో వైద్యం పొందుతూ మరణించడం పట్ల సి.పి.ఐ (ఎంఎల్) నెల్లూరు జిల్లా కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఆయనకు సంతాపం ప్రకటించింది. ఈ సందర్భంగా కావలి నేత, సి.పి.ఐ (ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్ మాట్లాడుతూ కామ్రేడ్ గద్దర్ విద్యార్థి దశనుండి విప్లవ రాజకీయాలతో విప్లవ కళాకారునిగా, సాంస్కృతిక నాయకునిగా ప్రజా ఉద్యమాల ఊపిరిగా నిలిచాడన్నారు. తుపాకీ గుండ్లను ఎదురొడ్డి చావు అంచువరకు వెళ్లివచ్చినవాడన్నారు. ఎందరో కళాకారులకు స్ఫూర్తిగా నిలిచినవాడన్నారు. కానీ తన రాజకీయాల చివరి దశలో విప్లవ మార్గం వీడి అన్యవర్గ రాజకీయ ధోరణలను వ్యక్తపరిచారన్నారు. అయినా ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎక్కువ భాగం పాటతో పెనవేసుకున్నదేనని, గద్దర్ మృతిపట్ల మరోసారి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సి.పి.ఐ (ఎమ్.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ సానుభూతి వ్యక్తపరుస్తున్నదన్నారు.

శంభుని కాపులకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయం

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి

విశాలాంధ్ర - కావలి: శంభుని కాపులకు ఎస్సీ హోదాలో ఎస్సి సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయం అని, స్థానిక ఎమ్మెల్యే ద్వారా అధికారులపై ఒత్తిడి చేయడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ జిల్లాలో తీర ప్రాంత గ్రామాల్లో అక్కడక్కడ శంభుని కాపులు అనేవారు మద్రాస్ వంటి తీరప్రాంతాల్లో నుంచి వచ్చి ఉన్నారని తెలిపారు. కావలి నియోజక వర్గంలో మూడు గ్రామాల్లో ఉన్నారని, వారికి గతంలో జీవో నెంబర్ 85 తీసుకొని వచ్చి ఎస్సి సర్టిఫికెట్లు తీసుకోవడం జరిగిందని, తద్వారా ఉద్యోగాలు కూడా కొందరు పొందారని ఆరోపించారు. దీనిపై హైకోర్టు సమగ్ర విచారణ జరిపించి, ఆ జీవోను కొట్టివేసిందని తెలియజేశారు. ఆ నియమకాలు కూడా రద్దు చేశారన్నారు. ఆ కులంలో ఆర్థిక, సామాజిక రంగాలలో ఎలాంటి వెనుకబాటుతనం లేదని, అలాంటి వారికి ఎస్సీ హోదాతో సర్టిఫికెట్లు ఇవ్వడం తగదని హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే పర్యటిస్తూ శంభుని కాపులు, రెడ్లు వారికి గతంలో రద్దు చేసిన వానిని పునరుద్ధరించి వారికి సర్టిఫికెట్లు జారీ చేయిం చడానికి అన్ని ప్రయత్నాల్లో ఉన్నానని, కలెక్టర్, ఆర్డీవో తో మాట్లాడాలని హైకోర్టులో కూడా పిటిషన్ వేశానని, టీవీల ద్వారా ప్రచారం చేస్తున్నారని తెలియజేశారు. గతంలో కూడా ఒక ఎమ్మెల్యే చేసి అభాసుపాలు అయ్యా రని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి దళితులైన మాల, మాదిగల నోరు కొట్టి తీర ప్రాంత గ్రామాల్లో మంచి ఆర్థిక బలం ఉన్నవారికి సర్టిఫికెట్ ఇప్పిస్తాననడం సరికాదని తెలియజేశారు. ఏ రాజకీయ నాయకుడైన ఎన్నికల ముందు అలాంటి జిమ్మిక్కులు చేయడం సహజమేనని విమర్శించారు.

ప్రయాణికులకు చక్రాల కుర్చీ బాహూకరణ

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఏపియస్ ఆర్టీసి బస్టాండ్ కు వచ్చే వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం జాతీయ స్థాయి దివ్యాంగ సంస్థ 'సక్షం ' సహకారంతో కావలి శాఖ ప్రతినిధులు చక్రాల కుర్చీ బాహూ కరించారు. సోమవారం సక్షం రాష్ట్ర శాఖ సంఘటనా కార్యదర్శి కృష్ణమోహన్ చేతుల మీదుగా చక్రాల కుర్చీని అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కేవీఆర్ బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా కేవీఆర్ బాబు మాట్లాడుతూ వృద్ధ, దివ్యాంగ ప్రయాణికులు బస్టాండ్ ఆవరణ లోపలికి వచ్చేందుకు చక్రాల కుర్చీ అవసరం అని కోరగానే సమకూర్చిన సక్షం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సక్షం రాష్ట్ర కోశాధికారి రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కె మాధవరెడ్డి, కార్యదర్శి రంగయ్య, నేత్ర ప్రముఖ్ వై లక్ష్మీనారాయణ, కావలి శాఖ ప్రతినిధులు మంగళగిరి వేణుగోపాలరావు, నాగమణి, ఆర్టీసీ సిబ్బంది ఎం రామకృష్ణ, డి రవిప్రకాష్, యస్కె మస్తాన్, కేవీ రమణయ్య, పీవీ మోహనరావు, పి చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీదారులకు భోజన ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంకు వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం భోజన పొట్లాలు, మజ్జిగ, మంచినీటి సీసాలు పంపిణీ చేసారు. రెడ్ క్రాస్ సేవల పట్ల అర్జీదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆర్డీవో కు ధన్యవాదములు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు కలికి శ్రీహరిరెడ్డి, డాక్టర్ కె మాధవరెడ్డి, మంగళగిరి వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

మూగబోయిన ఉద్యమ స్వరం: సీపీఐ

విశాలాంధ్ర - కావలి : ప్రజా కళాకారుడు, ప్రజా యుద్ధ నౌకగా ఖ్యాతి గడించిన గద్దర్ మరణం పూడ్చలేనిదని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు అన్నారు. విప్లవ గేయాలు ఎన్నో ఆలపించి విప్లవ భావాలను ప్రజలకు చేరవేసి వందలాది మంది యువత వామపక్ష పార్టీల వైపు వచ్చే విధంగా కృషి చేసిన విప్లవ యోధుడు గద్దర్ అని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రజలను ఆటలు పాటలు ద్వారా చైతన్య పరుస్తూ నిద్రపోతున్న ప్రజలను తట్టి లేపిన గొంతుక గద్దర్ అని అన్నారు. పారిశుద్యం, సామాజిక విషయాలను తన బుర్రకథ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాడని, కారంచేడు దళితుల హత్యలపై అవిశ్రాంత పోరాటం చేశారన్నారు. 5 దశాబ్దాలు తన స్వరాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారని, తన పాటలతో అన్ని వర్గాలను ఉద్యమం వైపు నడిపించి, ఉద్యమానికి ఊపిరిలూదిన గద్దర్ ప్రజల యొక్క అభ్యున్నతి కోసం ప్రతి నిత్యం ఆలోచించిన నిస్వార్థపరుడన్నారు. శరీరంలో ఆరు బుల్లెట్ల తుపాకి తూటాలతో నింపేసిన పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్యలపై జరిగే ఉద్యమాలకు ఎన్నడు వెన్ను చూపని యుద్ధ వీరుడన్నారు. కవిగా, విప్లవకారుడిగా, గాయకుడిగా కోట్లాది మంది హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్న ఉద్యమ కెరటం అనారోగ్య కారణాల వల్లన హైదరాబాదు ఆపోలో అసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని అన్నారు. జనం గొంతుక మన మధ్య లేకపోవటం బాధాకరమన్నారు. ప్రజా ఉద్యమానికి గద్దర్ మరణం తీరని లోటని, గద్దర్ మరణానికి నివాళి, సంతాపం తెలియజేస్తున్నామన్నారు.

తల్లిపాలు శిశువుకు అమృతం

విశాలాంధ్ర - కావలి : నవజాత శిశువు జన్మించిన గంటలోపే తల్లి ముర్రు పాలు పట్టించాలని, తల్లిపాలు శిశువుకు అమృతం అని పట్టణంలోని వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ రమ్య తెలిపారు. తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం డాక్టర్ రామ్ సెంటర్ విశోదయ ఆధ్వర్యంలో ఇందిరా నగర్ అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టత, ఉపయోగాలను వివరించారు.

విద్యుత్ విజిలెన్సు అధికారుల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపాలిటీ పరిధి లో విద్యుత్ విజిలెన్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తోట శ్రీనివాస రావు, కందుకూ రు ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తం టి వీరయ్య ఆధ్వర్యంలో కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో 32 బృందాలుగా ఏర్పడి సోమవారం తనిఖీలు చేశారు. తక్కువ లోడ్‌కు సర్వీసు తీసు కొని అదనపు లోడు వాడుతున్న 81 సర్వీసెస్‌కి రూ. 3,50,000 అపరాధ రుసుంగా విధించారన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ పరిధి లోని విద్యుత్ సిబ్బంది, ఆపరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్స్, ఆపరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

సీ ఫుడ్ ఫెస్టివల్ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఫిష్ ఆంధ్రా, భూమి ఆర్గానిక్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెరైన్ సీ ఫుడ్ ఫెస్టివల్ ను జయప్రదం చేయాలని నెల్లూరు జిల్లా మత్స్యశాఖ అధికారులు కోరారు. సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శోభిక తో సీఫుడ్ ఫెస్టివల్ బ్రోచర్ ను ఆవిష్కరించి ఫుడ్ ఫెస్టివల్ గురించి వివరించారు. ఈ నెల 11వ తేది నుండి 13వ తేది వరకు నెల్లూరు నగరంలోని శ్రీ కస్తూరి దేవి గార్డెన్ లో నిర్వహించబడునని తెలిపారు. ఒక మనిషికి 699 రూపాయలకే అడిగినంత సీఫుడ్ ను పెడతామని తెలిపారు. చేపలు, రొయ్యలు, పీతలు తోపాటు అరుదుగా దొరికే విలువైన మరికొన్ని చేపల రకాలను వండి వడ్డించి పెడుతున్నట్టు చెప్పారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థుల కోసం కాలేజీ ఐడి కార్డు చూపిస్తే వారికి రాయితీ ఉంటుందని తెలిపారు. మూడు రోజుల పాటు సీ ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందన్నారు. ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సీ ఫుడ్ ను అందిస్తామని వివరించారు. నెల్లూరు జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. అందులో భాగంగా నెల్లూరు పట్టణంలో 9వ తేది 2 కె రన్ చేపట్ట నున్నట్టు చెప్పారు. విఆర్ సి సెంటర్ నుండి ఆర్ టీసీ బస్టాండు, శ్రీ కస్తూరి దేవి గార్డన్ వరకు 2కె రన్ సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యస్. శ్రీనివాసులు, మత్స్యశాఖ సిబ్బంది నారాయణ, సిద్దయ్య, కళ్యాణ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర పత్రిక చందాల చేర్పింపు

విశాలాంధ్ర- నెల్లూరు:విశాలాంధ్ర దినపత్రిక చందాలను భక్తవత్సల నగర్ శాఖ ఆధ్వర్యంలో శాఖ కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐటీయూ సీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే ఆంజనేయులుల ఆధ్వర్యంలో 30 చందాలను చేర్పించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని నగరంలోని ప్రతి శాఖ కార్యదర్శులు విశాలాంధ్ర పత్రిక పెంపుదలకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి శాఖ కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా కే ఆంజనేయులు మాట్లాడుతూ బీవీనగర్ శాఖ పరిధిలో ప్రస్తుత 30 పేపర్లు వస్తున్నాయని త్వరలో 50 పేపర్ల కు పెంచుతామన్నారు.

కోడి పందేల స్థావరాల పై దాడులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల జోరెపల్లి ఫారెస్ట్ లో కోడి పందేలు జరుగుతున్న సమాచారంతో సిఐ కోటీశ్వర రావు ప్రత్యక్ష పర్యవేక్షణలో సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి దాడులు చేయగా కొంద రు పారిపోవడం తో నల్గురు పంద వు వ్యక్తులు-పులిపి నరేష్, శివ శంకర్,శింకర్ అమన్ వెల్, పోలె పాటి సుమన్ లను,1 కోడి పుంజును, మూడు వేల ఐదువందల ఇరవై రూపాయల నగదును పట్టుకుని స్టేషన్ కి తరలించారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు.

జనం గుండె చప్పుడు గద్దర్ సంతాప సభ



విశాలాంధ్ర - కలువాయి : ప్రజా యుద్ధ నౌక, సామా జిక విప్లవ కారుడు, ప్రజా కవి తన స్వరంతో కోట్లాది మందిలో చైతన్యం రగిల్చిన ప్రజా గాయకుడు, ఘనంగా గద్దర్ (గుమ్మడి విటల్ రావు) సంతాప సభ కలువాయి బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ అభిమానులు, ఆలోచనా పరులు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విప్లవ సాంస్కృతిక యుగకర్త ప్రజా గాయకుడు, కుల నిర్మూలన వాది, తన పాటను తూటాల,పేల్చిన సామాజిక బహుజన యుద్ధ సేనాధిపతి గద్దర్ (గుమ్మడి విటల్ రావు) సంతాప సభ నిర్వహించారు జిల్లా అధ్యక్షులు నిజమాల ప్రసాద్ మాట్లాడుతూ గద్దర్ జీవితం, త్యాగాల మయమని, వారు ఈ దేశంలోనే పేద బహుజన బడుగు వర్గాల ప్రజల కోసం తన పాట, మాట,ఆట ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి మార్క్సిజం నుండి అంబేద్కరిజం, బుద్ధుని మార్గంలో పయనించాలని పిలుపు నిచ్చారన్నారు. ఈ దేశంలోని ప్రజలు ఆయన మార్గంలో నడవడమే ఆయనకి గొప్ప నివాళులర్పించినట్లు అవుతుందని తెలిపారు. వారి, మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దండు పెంచలయ్య, పొనుగూట "చిన్నయ్య, రేవూరి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, గొల్లపల్లి నరసయ్య తదితరులు పాల్గొని చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ రెడ్డి నగర్ లో పేకాట ఆడుతున్న 7 మంది పేకాటరాయుళ్లను కావలి రూరల్ సిఐ ఎం.రాజేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.4000 నగదు స్వాధీనం చేసుకున్నారు. రూరల్ మండలంలో ఎక్కడైనా పేకాట, గంజాయి వివరాలు తెలిస్తే తెలపవలసినదిగా సిఐ రాజేష్ ప్రజలను కోరారు.

చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండ: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు:చేనేత కార్మికులకు అండగా వుంటూ వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ యం. హరి నారాయ ణన్ పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆప్కో స్టాల్ ను కలెక్టర్ యం. హరి నారాయణన్, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ యం. ఆదిలక్ష్మి తో కలసి ప్రారంభించారు. అనంతరం స్టాల్ లోప్రదర్శించిన చేనేత వస్త్రాలను కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం, నారాయణరెడ్డి పేటకు చెందిన చేనేత కార్మికులు కొలమల దయాకర్, సీతానాగేశ్వరరావు, శ్రీరాములులను కలెక్టరు జ్ఞాపికలతో, శాలువలతో ఘనం గా సన్మానించారు. అనంతరం కలెక్ట రు మీడియాతో మాట్లాడుతూ నేడు దేశ వ్యాప్తంగా చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నారన్నారు. ముఖ్యంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మనదేశంలో ఉత్పత్తి అయిన వస్తువులనే వినియోగించాలని జాతిపిత మహాత్మా గాంధీ పిలుపు నిచ్చారన్నారు. వారి ఆశయా లను గుర్తించుకొంటూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ చేనేత కార్మికులకు అండగా నిలుస్తూ వారి సంక్షేమానికి వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి సంవత్సరం 24 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు తమ వంతు సహకారం అందిం చాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలు చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేయాలని, చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం వల్ల చేనేత రంగాన్ని ప్రోత్సహించిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. తొలుత జాతీయ చేనేత దినోత్స వం సందర్భంగా గాంధీ బొమ్మ వద్ద ఏర్పా టు చేసిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాథ్ ప్రారంభించగా, ఈ ర్యాలీ గాంధీ బొమ్మ నుండి కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఆనంద కుమార్, నాబార్డు డిడిఎం రవిసింగ్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

పదవీ విరమణ డబ్బులు ఇప్పించండి..

రిటైర్డు ఉద్యోగి ఆవేదన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో స్టాఫ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదవీ విరమణ అయి 8సంవత్సరాలైన తనకు రావలసి న డబ్బులు ఇవ్వలేదని సోమవారం జగనన్న కు చెబుదాం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందించానని మన్నూరు అగ్గుర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంఘ అధ్యక్షులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి అవినీతి అక్రమాలకు సహకరించ లేదని పదవీ విరమణ చేసి 8 సంవత్సరాలు పూర్తయి నప్పటికీ ఇంకా రావలసిన అరియర్స్ జీతాలు, మెడికల్ లీవ్ అలవెన్స్, ఆర్జిత సెలవులు , సరండర్ లీవ్ సుమారు రూ 4, 74,344 లు రావలసిన మొత్తంను చెల్లించాలని పదేపదే అడిగి నప్పటికీ చెల్లింపక కాల యాపన చేస్తూ సంఘ సిఈఓ ఎస్.పెంచలయ్య సస్పెన్షన్ లో ఉన్నప్పటికీ అతనికి మాత్రం అరియర్స్ సంఘ విధులకు 70 రోజులు గై ర్హాజరు అయినప్పటికీ, సస్పెన్షన్ కాలానికి పూర్తి జీవితంలో చెల్లించడం, తనకు మాత్రం జీతంలు చెల్లింపక, హాజరు పట్టీలో తన పేరు లేకుండా వుండడం కారణం సంఘ అధ్యక్షుల అవినీతి కార్య క్రమాలకు తాను సహకరించక పోవడం, సంఘ ట్రాక్టర్ బాడుగలు వసూలు చేసుకుని సంఘంకు జమ చేయకపోవడం, ఎరువులు, విత్తనాలు బ్లాక్ మార్కెట్లో అమ్మీ ఇచ్చుటకు నేను సహకరించక పోవడం.అందుకు బ్యాంకు సిబ్బంది మరియు అప్పటి విభాగేయ సహకార శాఖ అధికారి పూర్తి సహకారం ఇవ్వడం చాలా బాధాకరమైన విషయం ఏమైనా సమస్య గురించి ఫిర్యాదు చేసిన సంఘం పై సెక్షన్ 51 విచారణపై స్టే ఆర్డర్ ఉన్నందున మరల 51 విచార ణ చేపట్ట లేము అని దాటే స్తూ సంఘమును నట్టేట ముంచి నారు. సెక్షన్ 51 కింద విచారణ పై స్టే ఆర్డర్ ఉంటే ఫిర్యాదులపై ఆంధ్రప్రదేశ్ సహకార సంఘము ల చట్టం 1964 సెక్షన్ 52 క్రింద విచారణ జరిపి దోషుల పై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవచ్చు కా నీ రాపూరు పిఎసిఎస్ నందు విచారణ జరిగితే తమ సిబ్బందితోపాటు తను కూడా ఆరోప ణలను ఎదుర్కోవాల్సి వస్తుంద ని స్టే ఆర్డర్ ను గత తొమ్మిది సంవత్సరాల నుండి రద్దు చేయకుండా కాపాడుకుంటూ వస్తోందని, నాకు రావలసిన మొత్తంను ఇప్పించవలసిందిగా స్పందన కార్యక్రమం లో ఎంపిడిఓ అప్పాజీ, ఎంఆర్ఓ ప్రసాద్‌కి వినతి పత్రం అందించామని బాధితుడు మన్నార్ అక్కుర్ తెలిపారు.

19న పంచాయతీ వార్డు మెంబర్ల ఎన్నిక

నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఏ ఎస్ పేట మండలంలో వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న నాలుగు పంచాయతీ వార్డు మెంబర్లకు ఈ నెల 19వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఎంపీడీవో ఎం భాస్కర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని చిరమన మూడో వార్డు, వేల్పులగుంట రెండో వార్డ్, మూ డో వార్డు, జమ్ము వరం 10 వ వార్డు కాకర్ల పాడు సభ్యుల కు ఎన్నికలు నిర్వ హించ నున్నట్లు తెలిపారు. ఆయా పంచాయతీల సచివాలయాల లో నామినేషన్లు ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరి స్తా రని తెలిపారు. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన 12వ తేదీన నామినేషన్లపై అప్పిలు 13వ తేదీన నామినేషన్ల అప్పీలు ఆర్డీవో కార్యాలయంలో పరిశీలన ఉంటుందని తెలిపారు. 14వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా మూడు గంటల పైన ప్రకటిస్తారు. 19వ తారీఖున ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. రీపోలింగ్ అవసరమైతే 20వ తేదీన ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. పంచాయితీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని పార్టీల వారు సహకరించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు: మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ 12/1 అల్లీపురం సచివాలయాన్ని మేయర్ స్రవంతి జయవర్ధన్ సోమవారం సందర్శించారు. సచివాల యంలోని ఇన్స్పెక్షన్ రిజిస్టరు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిస్టర్లతో పాటు నోటీసు బోర్డులోని ప్రభుత్వ పథకాల ప్రచార పత్రాలను మేయర్ పరిశీలించారు. సచివాలయ పరిధిలోని స్థానిక ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి పలు సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగామేయర్ మాట్లాడుతూ స్థానిక 12వ డివిజన్ 12/1 అల్లీపురం సచివాల యంను సందర్శించామన్నారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు పెన్షన్లు, అమ్మ వడి, రేషన్ కార్డులు, టిడ్కో ఇళ్ళు తదితర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా, పథకాలు అందే క్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని మేయర్ ఆరా తీశారు. సచివాలయ కార్యదర్శులు తమ పరిధిలోని గృహాలలో విచారించి నూతనంగా అర్హులైన వారికి పెన్షన్లను, కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న వివిధ రకాల సేవలను గడువు లోప ల పూర్తి చేయాలని తెలిపారు. స్పంద న వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దిష్ట గడువు లోపు పరిష్కారం అందించాలని సచివాలయ కార్యదర్శు లను మేయర్ ఆదేశిం చారు. ప్రజలకు అందించేసే వలలో సచివాయ కార్యద ర్శులంతా నిబద్ధత పాటించాలని సూచించారు. పరిష్కరించలేని ఫిర్యాదులను నగరపాలక సంస్థలోని తమ కార్యాలయం దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుం టామని మేయర్ తెలిపారు. సచివాలయ కార్యదర్శులు, వాలం టీర్లకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే వాటిని తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

102 మంది వైసీపీలో చేరిక

- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర-మనుబోలు: కాలం చెల్లిన కాసు లాంటి రాజకీయ నాయకుడని సోమిరెడ్డిపై మంత్రి కాకాని గోవర్ధన్ విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో టిడిపి నుండి వైసీపీలో చేరికలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ సోమిరెడ్డి కాలం చెల్లిన రాజకీయ నాయకుడితో సమానమని విమర్శించారు. ఆరవసారి కూడా సోమిరెడ్డి ఓడిపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. టిడిపి ప్రభుత్వంలో సోమిరెడ్డి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం జరుగుతుంటే ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. సోమిరెడ్డి ది కమిషన్లు దండుకునే నీచమైన బ్రతుకని విమర్శించారు. పది కుటుంబాలు కూడా చేరకనే 150 కుటుంబాలు చేరారని చెప్పుకుంటూ సోమిరెడ్డి కాలం గడుపుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో ఇంటింటా వాలంటీర్ల ద్వారా సంక్షేమం జరుగుతుంది కాబట్టే ప్రజల్లో స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామన్నారు. అదే సోమిరెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమం చెప్పుకునే పరిస్థితి లేదని విమ ర్శించారు. గ్రామస్తులు రాబోయే ఎన్నికల్లో విజ్ఞతతో ఓటువేయాలని సూచించారు. అంతకు ముందు గ్రామ మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ అక్కంపేట గ్రామం గతంలో కన్నా అభివృద్ధి సంక్షేమంతో కలకల్లాడుతోందని ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సూచించారు. గ్రామంలో గతంలో వచ్చిన మెజార్టీ కంటే 10 ఓట్లు ఎక్కువే వస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో టిడిపి కు ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు. అనంతరం మంత్రి కాకాని 102 మందిని వైసిపి కండువా కప్పి మంత్రి పార్టీలో ఆహ్వానించారు. అంతేకాకుండా పార్టీలో చేరిన వారందరికీ తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మనుబోలు ఉప సర్పంచ్ %జీజూ% కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, సాయి మోహన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మహేంద్ర వర్మ ,సుధాకర్ రెడ్డి ,ముంగర రవీందర్ రెడ్డి, మధు రెడ్డి, తులసీ రామ్ యాదవ్ ,పల్లం రెడ్డి భాస్కర్ రెడ్డి ,సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా గాయకులు గద్దర్ మృతి తీరని లోటు: ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు: ప్రజా గాయకులు గద్దర్ మృతి తీరని లోటని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చెసిన విలేకరుల సమావేశంలో రంగయ్య మాట్లా డుతూ ఓ ధ్రువ తార నేలరాలిందని తన గొంతుతో ప్రజల్ని చైతన్య వంతుల్ని చేసిన ప్రజా గాయకులు గాన గంధర్వులు గద్దర్ మృతి పేద వర్గాలకు తీరని లోటని ఇదే ఆయనకు మేము అర్పిస్తున్న అశ్రు నివాళి అని ఆయన మొదటి నుంచి ఎంఆర్‌పీఎస్ ఉద్యమానికి ఎంతో సహాయం అందించే వారని ఎంఆర్‌పీఎస్ బహిరంగ సభలో పాల్గొని ఎస్‌సి వర్గీకరణ ఆవశ్యకతను వివరించేవారని గుర్తు చేసిన ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవింద రంగయ్య మాదిగ తెలిపారు. వీరితో పాటు ఎంఆర్‌పీఎస్ రాపూరు మండల అధ్యక్షులు మద్దూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం సోమవారం న్యూఢిల్లీలో పార్ల మెంట్ భవనంలో నిర్వహించా రు. ఈసమావేశంలో పార్లమెంట రీ స్టాండింగ్ కమిటీ సభ్యులైన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొ న్నారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ సత్యపాల్ , పార్లమెంట్ సభ్యులు బాలశౌరి, శ్యాం సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతన్నల నిరసన

విశాలాంధ్ర -జలదంకి: సా గు నీటి కోసం రైతన్నలు రోడ్డె క్కి నిరసనకు దిగిన సంఘ టన సోమవారం జలదంకి మండలంలో చోటు చేసుకుం ది. చిన్న క్రాక సమీపంలో కావలి- ఉదయగిరి రోడ్డుపై , చిన్న క్రాక రిజర్వాయర్ ఇన్ఫాల్ వద్ద పెద్ద ఎత్తున రైతులు రోడ్ మీద బైఠాయించారు. కోదండరాంపురం ,చిన్న కాక, వేములపాడు, బి కే అగ్రహారం తదితర గ్రామాల్లో దాదాపు 600 ఎకరాలు వరి ,వేరుశనగ పంటలు సాగు చేశామని అయితే తీవ్ర వర్షాభావంతో పంటలు ఎండుతున్నాయని అధికారులకు పాలకులకు ఎన్నిసార్లు విన్న వించిన ఫలితం లేదని చివరకు రోడ్ ఎక్కాల్సి వచ్చిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందేంతవరకు పోరాటాన్ని విరమించేది లేదని రోడ్డుపై బైఠాయించడంతో దాదాపు కిలో మీటరు మేర వాహనాలు నిలిచి పోయాయి. జలదంకి తహశీల్దారు పద్మావతి, ఎస్సై ఆదిలక్ష్మి లు హుటా హుటిన రైతన్నల వద్దకు వచ్చి పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేస్తా మని, న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతన్నలు సమ్మె విరమించారు. దాదాపు 400 మందికి పైగా రైతలు నిరసన లో పాల్గొన్నారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- జలదంకి: జలదంకి నూతన ఎస్ఐగా పి ఆదిలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వీరేంద్రబాబు నెల్లూరు నవాబు పేట స్టేషన్‌కు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ ఆదిలక్ష్మికి జలదంకి మండలం వైసీపీ రైతు విభాగ అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి, చింతలపాలెం ఉప సర్పంచ్ సుబ్బారావు, నాయకులు గండు రఘు రాంరెడ్డి, డీకే అగ్రహారం నాయకులు వల్లేపు ఏడుకొండలు, మాల కొండయ్య పలువురు నేతలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

శిథిలావస్థకు చేరిన వాటర్ ప్లాంట్ ను బాగుచేయండి: టిడిపి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి 25వ డివిజన్ టీడీపీ ఇన్చార్జి మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక నేతలతో కలిసి మునిసిపల్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ బుజబుజ నెల్లూరు 25వ డివిజన్లోని మినరల్ వాటర్ ప్లాంట్ 2 సంవత్సరాల 5 నెలలనుండి శిథిలావస్థకు చేరుకుంది. గతంలో వాటర్ ప్లాంట్ వాటర్ స్టోరేజ్ కెపాసిటి 80000 (లీటర్లు) స్టోరేజ్ గల మిషన్స్ దాదాపు 3500-4000 కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాటర్ సప్లై చెయ్యబడింది. అంతటి వాటర్ స్టోరెజ్ ప్యూరిపై గల మిషనరి మొత్తం శిదిలావస్తకు చేరుకోవడం ప్రజలందరికి చాలా ఇబ్బందికరం. బుజబుజ నెల్లూరులోని దాదాపు 4000 కుటుంబాలు 21 వేలమంది జనాభా గల డివిజన్లోని అంతటి మినరల్ వాటర్ ప్లాంట్ రిపేరు కారణంగా ప్రజాలందరు తాగునీటికి చాలా అవస్థలకు గురవుతున్నారు. అందువలన మినరల్ వాటర్ క్యాన్లు బయటకొనాలంటే ఒక క్యాన్ 15 రూపాయల నుండి 20 రూపాయల వరకు ఖర్చుపెట్టి కొనలంటే నిరుపేదలు మధ్య తరగతి కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురిఅవుతాన్నారు. గతంలో వాటర్ ప్లాంట్ రనింగ్ లో వున్నప్పుడు ప్రజలందరికి రూ.2 కి వాటర్ క్యాన్ ఇస్తున్నారు. అప్పట్లోబుజబుజ నెల్లూరులోని ప్రజలందరికి త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండేనే ఇప్పుడు పరిస్థితి త్రాగు నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారు దయవుంచి ఇప్పుడైన ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని మినరల్ వాటర్ ప్లాంట్ని రిపేరు చేయించి తాగు నీటిని ప్రజలందరికి అందించగలరు అని కోరుచున్నాము. గతంలో కూడా పలుమార్లు కమిషనర్ గారిని కలిశాము రిపేరు చేయాలని కాని ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడైనా రిపేరు చేయించాలని కోరుతున్నామన్నారు. దీనిపై కమిషనర్ వికాస్ మర్మత్ సానుకూలంగా స్పందించి శుక్రవారం పరిశీలించి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటుపల్లి బాలకృష్ణ యాదవ్ మిర్చి రవి రేగుంట మణి ఎడవల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పునరావృతం కానివ్వొద్దు: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రజా సమస్యల పరిష్కా ర వేదికగా జరుగుతున్న స్పందనలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరా వృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యా లయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని 'డయల్ యువర్ కమిషనర్'లో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా అర్జీలను కమిషనర్ స్వీక రించారు. అందుకున్న సమస్య లకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికా రులను కమిషనర్ ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. యట్టు వ్యా, జగనన్న కు చెపుదాం 1902, స్పందన, ఎ.పి సేవా పోర్టల్‌ను నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతిరోజూ మూడు సార్లు పరిశీలిం చుకోవాలని, ఫిర్యాదులు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. స్పందన ఎండార్స్ మెంట్ అందరికీ అర్థమయ్యేలా ఉండాలని, సెక్షన్లు టెక్నికల్ విషయాలను పొందుపరచాలని కమిషనర్ సూచించారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులందరికీ సంక్షేమాన్ని అందిం చేందుకు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల కార్యద ర్శులను సమన్వయం చేసుకుని సురక్షను విజయ వంతం చేయాలని కమిషనర్ సూ చించారు. స్పందన సమస్యల పరిష్కారం తీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు అర్జీదారునితో నేరుగా విచారణ చేస్తున్నా యని, నగర పాలక సంస్థ సంబంధిత విభాగం అధికారి, సచివాలయ కార్యదర్శి ఫిర్యాదుదారుని కలిసి శాశ్వత పరిష్కారం అందిం చాలని సూచించారు. స్పందన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులంతా కృషి చేయాలని కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్య లకు పారదర్శకమైన పరిష్కారాన్ని, సూచించిన గడువులోపు అందిం చేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలని కమిషనర్ కోరారు.

రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలకు నాంది పలికిన ముఖ్యమంత్రి

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గతంలో ఎన్నడూ లేని విధంగా రెవెన్యూ వ్యవస్థలో సరికొత్త సంస్కరణలకు నాంది పలికిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పునరు ద్ఘాటించారు. సోమవారం పొదలకూరు తహశీల్దారు కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టిన అనేక సంస్కరణలు పేదలకు, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నాయన్నారు. చుక్కల భూముల సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. 20 ఏళ్లుగా అనుభవిస్తున్న భూములకు హక్కులు కల్పిస్తున్నట్లు, సిజెఎఫ్ఎస్ భూములకు డీకేటీ పట్టాలుమంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అన్నిరకాల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందు కుకృషిచేస్తున్నట్లు చెప్పా రు. గతంలో రెవెన్యూ సమస్యలపై సమావేశం నిర్వహిస్తే కుప్పలు తెప్పలుగా అర్జీలు వచ్చేవని, ఇప్పుడు 75శాతం మేర రెవెన్యూ సమస్యలపై అర్జీలు తగ్గి, కేవలం 25 శాతం మాత్రమే వస్తున్నాయని మంత్రి చెప్పారు. రానున్న మూడునెలల్లో సర్వేపల్లి నియోజక వర్గం లో రెవెన్యూ సమస్యలు లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామని, ఇందుకు సంబంధించి అధికారులకు పూర్తి స్థాయి లో ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఐదేళ్లలో సర్వేపల్లి నియో జక వర్గం లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రెవిన్యూ సమస్యలను పరిష్క రించేందుకు అన్ని మండలాలకు సమర్థవంతమైన తహశీల్దార్లను నియ మించినట్లు మంత్రి చెప్పారు. తొలుత ప్రజల నుంచి మంత్రి అర్జీలు స్వీకరించి అధికారుల సమక్షంలోనే వాటికి పరిష్కార మార్గం చూపిం చారు. కొన్ని అర్జీలను పూర్తిస్థాయిలో విచారించి త్వరగా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వసంత కుమార్, ఎంపీడీవో నాగేష్ కుమారి, వీఆర్వోలు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసీపీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర- ఉదయగిరి: చిత్తూరు జిల్లా పుంగనూరులో వైసీపీ కార్యాలయం పై టీడీపీ కార్యకర్తల దాడికి నిరసనగా మండల వైసీపీ స్థానిక బస్టాండ్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ శ్రేణులు వైసీపీ కార్యాలయాన్ని అడ్డుకో బోయిన పోలీసులపై దాడి చేయడం పిరికి పంద చర్యగా అభివర్ణించారు. దాడిని ఖండించా రు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనుచిత వ్యాఖ్యల వల్లే దాడులు జరిగాయని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న మీకే అంత సమర్థత ఉంటే, అధికార పక్షంలో ఉన్న తమకు ఎంత ఉండాలని ప్రశ్నించారు ముఖ్యమంత్రి, తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మీలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ఉంటే మీ పార్టీ నాయకుల పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. తమ నాయకుని సహనాన్ని పరీక్షించవద్దని ఆయన టిడిపి శ్రేణుల్ని హెచ్చరించారు. వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలతో దూసుకుపోతా ఉంటే కడుపు పంటతో టిడిపి నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. తమ నాయకుని మౌనం చేతగానితనంగా భావించవద్దని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేసే టిడిపిని, నాయకుల్ని, కార్యకర్తలను రాష్ట్ర ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ నెంబర్ షేక్ గాజుల తాజుద్దీన్, వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలని కలెక్టర్ కు వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : మెడికల్ మాఫియా దోపిడీని అరికట్టాలని కోరుతూ కలెక్టర్ హరి నారాయణన్‌కు వినతి పత్రం చేశారు. కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో సోమవారం ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్.మున్నా వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ మెడికల్ మాఫియా రోజురోజుకు రాష్ట్రంలో పెట్రేగిపోతుందని ఆరోపించారు. మెడిసిన్ (మాత్రలపై) ముద్రించిన పేర్లను డూప్లికేట్ గా ముద్రించి నాసిరకం ముందులు అమ్మకాలు జరిపి, ప్రజల ప్రాణాలతో మెడికల్ మాఫియా చెలగాటమాడుతుందన్నారు. పలు ఆసుపత్రుల వద్ద ఒక కంపెనీకి సంబంధించిన మందులను మాత్రమే విక్రయాల జరుపుతుండడం ఏమిటని ప్రశ్నించారు. దీని వెనక మాఫియా దాగి ఉందని తెలిసిన విషయమేనని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ మెడిసన్ (మందుల) విక్రయాలు జరుపు తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయన్నారు. అవసరంలేని పరీక్షలను చేసి రోగుల వద్ద నుంచి, మాఫియా దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోగి అత్యవసరంగా ఆస్పత్రిలో చేరాల్సి వస్తే, రోజు ఆస్తులు నమ్మి వైద్యులకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. వీటన్నిటిని పై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సబబు? అని ప్రశ్నించారు. తక్షణమే సంబంధిత అధికారులు సమస్యపై మెడికల్ మాఫియా పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నివాసాల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం ఆపాలి: సీపీఐ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: గృహాల మధ్య విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయించాలని సీపీఐ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పి బాలకోటయ్య సబ్ కలెక్టర్‌కి సోమవారం స్పందన లో వినతి పత్రం అందించారు. రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ రిలయన్స్ మార్ట్ కి దక్షిణం వైపు ఇళ్ల మధ్య నిర్మాణం చేపట్టడం వల్ల ప్రజలు భయాందోళన చెందుతున్నారని ఆయన సబ్ కలెక్టర్ వివరించారు. ఎవరికి ఇబ్బంది లేని ప్రాంతం నుండి తరలించవలసిన అవసరం ఏమిటని ఆయన ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం చేస్తున్న బాధ్యులను ప్రశ్నించారు. ప్రస్తుతం నిర్మాణం చేస్తున్న ప్రాంతంలో గతంలో రిలయన్స్ టవర్ నిర్మాణం చేయబోతుండగా ప్రజలు అడ్డగించిన విషయం ఆయన గుర్తు చేశారు. చుట్టు పక్కల గృహ యజమానుల అనుమతి కూడా తీసు కోకుండా ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణానికి ఎలా అనుమతి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. సబ్ కలెక్టర్ జోక్యం చేసుకుని వెంటనే నిర్మాణాన్ని నిలుపుదల చేయించి ప్రజల భయాలను తొలగించాలని ఆయన కోరారు.

ఏపీ ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గా లీలా మోహన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కన్వీనింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా పి.లీలామోహన్ ఎన్నిక య్యారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్రస్థాయి సమావేశా నంతరం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని 15 మందితో యూనియన్ చీఫ్ కోఆర్డినేటర్ గుజ్జుల ఈశ్వరయ్య ప్రకటించారు. రాష్ట్ర కన్వీనర్ గా పి లీలామోహన్, కో కన్వీనర్లు గా కెవికె విశ్వ మోహన్ (నెల్లూరు) ఆర్. రామనాథం(గుంటూరు), డాక్టర్ చెన్నకేశవులు(అనంతపురం), పి కృష్ణ చైతన్య (అన్నమయ్య) లను సభ్యులు గా గోన సింహాచలం (శ్రీకాకుళం) కే శ్రీనివాస్ (బాపట్ల) ఎంకల్పన (సత్యసాయి) నూక తోటి రవికుమార్ (ప్రకాశం) టి గౌరీ శంకర్ (నెల్లూరు) కే దనపాల్ (నెల్లూరు) కే కోదండ రామిరెడ్డి (నెల్లూరు) రెడ్డప్ప (తిరుపతి) రామయ్య (చిత్తూర్) తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ లీలా మోహన్ మాట్లాడుతూ నూతనం గా ఎన్నికైన కన్వీని యన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీన గుంటూరులో జరగబోవు రాష్ట్ర స్థాయి సమావేశంలోపు జిల్లా 26 జిల్లాల్లో యూనియన్ కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రైవేట్ టీచర్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పదివేల కరపత్రాలతో 26 జిల్లాల్లో ప్రచార నిర్వహించి గుంటూరులో జరగబోవు సమావేశం లోపు సమస్యలపై వివిధ రూపాలలో అన్ని జిల్లాల్లో పోరాటం నిర్వ హించ బోతున్నామని జరగబోవు పోరాటాలలో రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొని తమ హక్కులు సాధించు కోవడంతోపాటు సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటంలో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

మా పొలాలకు రక్షణ కల్పించండి

- సబ్ కలెక్టరుకు బాధితుల వినతి

విశాలాంధ్ర- లింగసముద్రం :గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారుల లీలలు ఒక్కొక్కటి ప్రస్తుతం బహిర్గతమవుతూ క్షేత్రస్థాయిలో ప్రజలు తమ పొలాలు భూముల రక్షణ కోసం ఎంత ఇబ్బంది పడుతున్నారో ఇప్పటికే పలు అంశాలు సంఘటనలు రుజువు చేశాయి. ఈ క్రమంలోనే లింగసముద్రం మండలం పరిధి వెంగళాపురం గ్రామపంచాయతీలో మరోసారి తన భూమికోసం మేకల హనుమంతరావు అనే వ్యక్తి సబ్ కలెక్టర్ శోభికను సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలుసుకొని వినతి పత్రం అందజేసి తన సమస్యను ఆవేదనను ఆమెకు సంపూర్ణంగా వివరించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో 51 సెంట్ల భూమిని కొనుగోలు చేయించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 191/7 లో తనకు నాలుగు సెంట్లు భూమి ఉండాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు సెంట్లు భూమి ఉందని వేరే వారికి ఆన్‌లైను పేరు నమోదు చేశారని వివరించారు. తన తండ్రి వారసత్వం ద్వారా తమ సోదరులు అందరికీ వచ్చిన విలువైన భూమిని తమకు తెలియకుండా తమ సోదరులు ఇతరులపై ఆన్‌లైను చేశారని ఈ అంశంపై విఆర్ఓను ప్రశ్నించగా తనకు తెలియదని గతంలో పనిచేసిన విఆర్వోలను ప్రశ్నించాలని పేర్కొన్నట్లు తెలిపారు. తన భూమి సాధన సరిసేందుకు ఎనిమిది నెలల క్రితం విఆర్వో తన నుంచి 5వేల రూపాయలు నగదు తీసుకున్నారని ఇంతవరకు పని చేయలేదని ఆరోపించారు. ఇప్పటికన్నా తనకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

వైసిపి తలుచుకుంటే చంద్రబాబు అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లలేరు: వైసీపీ

విశాలాంధ్ర -జలదంకి: రాష్ట్రంలోని వైసీపీ నేతలు అంతా తలుచుకుంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ప్రతిపక్షంలో కూడా లేకుండా చేయటమే కాక, అసెంబ్లీ గేటు వద్ద కూడా పోయే పరిస్థితి ఉండదని జలదంకి మండలం వైసిపి కన్వీనర్ చేవూరి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఈసారి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నారని, 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అడ్రస్ గల్లంతు ఖాయమని జోస్యం చెప్పారు. ఉనికి చాటుకోవడం కోసమే పుంగనూరులో చంద్రబాబు అండ్ కో పోలీసులపై దాడులు చేశారన్నారు. టిడిపి నేతలు పద్ధతి మార్చుకొని హుందాగా వ్యవహరించాలన్నారు. సోమవారం పుంగనూరులో టిడిపి చేసిన ఘటనను నిరసిస్తూ మండల కేంద్రమైన జలదంకి లోని స్థానిక బస్టాండ్ సెంటర్లో వైసిపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైసిపి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా పోలీసులపై దాడులు చేసిన ఘటన జరగలేదని, చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండి పోలీసులపై దాడులు చేయడం మంచి కాదన్నారు. కేవలం ఉనికి కోసమే ఇలాంటి చర్యలకు టిడిపి పాల్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జల వెంకీ సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జడ్పిటిసి శివ లీలమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, చామదల సచివాలయ కన్వీనర్ ఒంటేరు చిన్న లక్ష్మీ నరసారెడ్డి, నాయకులు గుర్రం జగ్గయ్య నాయుడు, పసుపులేటి ప్రసాద్, గండు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు టిడిపి మహాశక్తి ప్రారంభం

విశాలాంధ్ర- రాపూరు: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టో భవి ష్యత్తుకి గ్యారంటీ లో భాగంగా మహిళల కోసం ముఖ్యంగా పొందు పరిచిన మహాశక్తి కార్యక్రమాన్ని మంగళవారం వెంకటగిరి నియోజకవర్గ టిడిపి మాజీ ఎంఎల్ఏ, నియోజక వర్గ ఇన్‌చార్జి కురుగొండ్ల రామ కృష్ణ ఆధ్వర్యంలో రాపూరు మండలం సిద్దవరం గ్రామమంలో నిర్వహించ నున్నామని రాపూరు మండల టిడిపి మండల అధ్యక్షులు దందోలు వేంకటేశ్వర్లరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండలం లోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు మరి యు యూనిట్ ఇంచార్జీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల అధ్యక్షు లు దందోలు వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు.

నేడు పోలీస్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాలు ఆటో వేలంపాట

విశాలాంధ్ర- లింగసముద్రం: జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాను సారం వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు ఆటో ఈనెల 8 ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు.

జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి: వైసీపీ

విశాలాంధ్ర -కలువాయి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేశారని రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్మోహన్ రెడ్డి తోనే , సాధ్యమని ఆ సంక్షేమాన్ని చూసి ప్రజలు ఆశీర్వదించాలని వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు , వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి కోరారు. మండలకేంద్రంలోని కలువాయి-సచివాలయ-1 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హిం చారు. ముందుగా నేదురుమల్లి రామకుమార్ రెడ్డి కి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరించి, బుక్ లెట్లు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు మరో సారి తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మవ ద్దన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్క రికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, బి.అనీల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, ,సర్పంచ్ పెంచలమ్మ, మండల కన్వీనర్ ఎంవీ. కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు చాలా సుబ్బ రామిరెడ్డి, ఎమ్మార్వో జీ. స్వర్ణ ,ఎంపీడీవో నారాయణ మండల వైసీపీ నాయకులు వైసిపి కార్యకర్తలు అభిమా నులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డిని సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో ఎస్పీ తగు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. పలు విషయాలపై సుదీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం.

పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి చేయండి: ఎంఈఓ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలల్లోని విద్యార్థు ల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని రాపూ రు మండల విద్యాశాఖ అధికారి గుం డవోలు శ్రీనివాసులు తెలిపా రు. సోమవారం సాయంత్రం మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో ఎంటిఎస్ ఉపాధ్యాయులతో తొలిసారి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రా మాల్లోని పెద్దలతో మంచి సంబంధాలు ఏర్పరచుకుని తద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా తమ శక్తి వంచనలేకుం డా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరచుకొని ఆటపాటలతో అ భినయాలతో విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులు ఉ పాధ్యాయుల పట్ల ఆకర్షితులై క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అవుతారని సూచించా రు. ఈ సమావేశంలో సీనియర్ మండల ఉపాధ్యాయులు బత్తి న వేణుగోపాల్ రెడ్డి, డేటా ఎం ట్రీ ఆపరేటర్ షేక్ ఖుద్దూస్, ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ షేక్ రఫీ జ్, సిఆర్ఎంటిలు పి నర సింహులు, జె సౌజన్య, జె.ముర ళి, ఎం.బుజ్జమ్మ, ఆర్. ప్రసన్న కుమార్, బి ప్రసాద్, ఎంటిఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వన్ నేషన్-వన్ గ్యాస్-గ్రిడ్, సహజ వాయువు పైప్‌లైన్ ఏర్పాటు వివరాలు తెలపండి?

- పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 'వన్ నేషన్-వన్ గ్యాస్-గ్రిడ్ పథకం కింద కేంద్రం 33,500 కిలో మీటర్ల సహజవాయువు పైప్‌లైన్ నెట్ వర్క్ ఏర్పాటు చేయాలని లక్ష్యం గా పెట్టుకుందా..?' అలా అయితే ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ- వైజాగ్ - శ్రీకాకుళం సహజ వాయువు పైప్‌లైన్ ఏర్పాటు, ఎప్పటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టు కున్నారు? పైప్‌లైన్ ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిగతులపై వివరాలు తెలపండి..?" అని ప్రశ్నించారు. అందుకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి రామేశ్వర్ తేలి సమాధాన మిచ్చారు. ప్రాథమిక ఇంధన మిశ్రమంలో సహజ వాయువు వాటాను పెంచే లక్ష్యంతో "ఒక దేశం - ఒక గ్యాస్ గ్రిడ్" లో భాగంగా దేశంలో సహజ వాయువు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్రం దృష్టి సారించిందని చెప్పారు. పెట్రోలియం నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డ్ ఆధ్వర్యంలో 33,592 కి.మీ సహజ వాయువు పైప్‌లైన్ నెట్‌వర్క్ అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో దేశ వ్యాప్తంగా 23,173 కి.మీ సహజవాయువు పైపులైన్లు, స్పర్ లైన్లు, ట్రై-ఇన్ కనెక్టివిటీ, సబ్-ట్రాన్స్‌మిషన్ పైప్‌లైన్‌లు ప్రత్యేక పైప్‌లైన్ లు ఇప్పటికే ఉన్నాయన్నారు. ఇప్పటికే 12,206 కి.మీ పొడవు పైప్‌లైన్ నిర్మాణం వివిధ దశల్లో ఉందని పేర్కొన్నారు. కాకినాడ-వైజాగ్-శ్రీకాకుళం సహజవాయువు పైప్‌లైన్ కూడా ఇందులో భాగమేనని, దీని బాధ్యత పిఎన్‌జిఆర్‌బి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చూస్తుం దన్నారు. జూన్ 2024 కల్లా పనులు పూర్తి చేస్తామని మంత్రి సమాధానం ఇచ్చారు.

బీసీ సంక్షేమ శాఖాధికారి పనితీరుపై సమగ్ర విచారణ జరపాలి

ఏపీ బీసీ విద్యార్థి ఫెడరేషన్ డిమాండు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బీసీ సంక్షేమ శాఖ నిర్వహణ జిల్లా అధికారి పనితీరుపై సమగ్ర విచారణ జరిపి బిసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏపీ బీసీ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ ఉల్లిపాయలు మురళీకృష్ణ యాదవ్ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో కలెక్టరుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పనితీరు చాలా అధ్వానంగా తయార యిందన్నారు. జిల్లా అధికారి వసతి గృహాల నిర్వహణ పై పర్యవేక్షణ కొరవడిన కారణంగా సంక్షేమ అధికారులు వసతి గృహాలను అధ్వానంగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలోని చాలా హాస్టల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కరువై సరైన తాగునీరు, లేక ప్రభుత్వం సూచించిన డైట్ మెనూ సరిగ్గా అమలు పరచుక పోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో నాలుగు సబ్ డివిజన్లో నలుగురు సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఉన్నప్పటికీ పర్యవేక్షణ నామాత్రంగా చేస్తున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారుల వద్ద నుండి జిల్లా అధికారి నెలసరికి ఓ విద్యార్థికి కొంత నగదు చొప్పున వసూలు చేస్తూ మెనూ పట్టించు కోవడం లేదని మహిళా విద్యార్థులు ఉండే వసతి గృహాల్లో అయితే పరిస్థితి దారుణంగా ఉంది. ఇటీవల కాలంలో నెల్లూరు సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారి వారి పరిధిలో నిధులు వినియోగం విషయంలో పత్రికల్లో పలు కథనాలు వచ్చాయి. ఈ విషయం పై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. జిల్లాలోని బీసీ వసతి గృహాల భవనాలు రిపేర్లకు గురై విద్యార్థులు ఉండేందుకు అసౌకర్యంగా ఉన్న జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా కార్యాలయంలో సిబ్బంది సమయ పాలన పాటించకపోవడం తో సందర్శకులకు సమాధానం చెప్పే వారు లేక సమస్యలపై వెళ్లినవారు వెను తిరుగుతున్నారు. ఇటీవల బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకంలో కూడా పెద్ద ఎత్తున నగదు చేతులు మన ట్లు ఆయన ఆరోపించారు. బీసీ సంక్షేమ శాఖలో అధికారుల మధ్య సయోధ్య లేకపోవడం తో శాఖ నిర్వహణ అధ్వానంగా తయార యిందన్నారు. చాలా నెలలుగా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు కూడా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అందలేదన్నారు. ఈ విషయాలపై ప్రత్యేక అధికారితో సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏపీ బీసీ విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి నాయకులు జి.ప్రవీణ్ ,ఓంకార్, రాము,సుధీర్ యాదవ్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కలెక్టరేట్ వద్ద ధర్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మున్సిపల్ కార్మికు లను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విఆర్‌సి గ్రౌండ్ నుండి ర్యాలీ గా బయలుదేరి కలెక్టర్ కార్యా లయం వద్ద సోమవారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భం గా ధర్నాను ఉద్దేశించి సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే. పెంచల నర్సయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న వారిలో నూటి కి నూరు శాతం దళితులు గిరిజనులు. గతం లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఔట్‌సో ర్సింగ్ కార్మి కులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు పర్మినెంట్ చేస్తామని, నాలుగున్నర సంవ త్సరా లు పూర్తి కావస్తున్న ఇంతవరకు దాని గురించి పట్టించుకోకపోవడం దారుణం అన్నా రు. అంతే కాకుండా మున్సిపల్ కార్మికు లకు సంబంధించి ఆప్కాసులో చేర్చడం వల్ల గతంలో ఎప్పుడూ లేని విధంగా 60 సంవత్సరాల పైబడి న కార్మికు లందరినీ ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫి ట్స్ ఇవ్వ కుండా ఉద్యోగాల నుండి తొలగి స్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికు లకు తొలగించారని ఇంజనీరింగ్ కార్మికు లకు హెల్త్ అలవెన్స్ ఇవ్వకుండా కనీసం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు ఇవ్వడం లేదన్నారు. దినసరి కూలీలుగా పనిచేస్తున్న వారిని మున్సిపల్ కార్మికులుగా గుర్తించడం లేదని, మాట తప్పను మడమ తిప్పను అని చెప్పే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికుల కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల బతుకులు మారుతాయని ఆశిస్తే నిరాశే ఎదుర యిందన్నారు. ఇప్పటికైనా పర్మినెంట్ చేస్తామన్న హామీని అమలు చేయాలని, లేదంటే సమ్మెలోకి పోయేదానికి కూడా వెనకాడబోమని తెలిపారు. అనంతరం కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, దేశ మూర్తి, సుజాత, సునీల్, కామాక్షమ్మ, వజ్రమ్మ, సలోమి, నాగేంద్ర, రఫీ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలపై అప్రమత్తంగా ఉండాలి: టిడిపి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: బిఎల్ఏలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిల సమావేశంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వర రావు ఓటర్ల జాబితాల విషయంలో బూత్ లెవల్ ఏజెంట్లు ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై కందుకూరు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం జరిగింది. నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ వరకు ఓటర్ వెరిఫికేషన్ జరుగుతోందని, ప్రతి బిఎల్ఏ తప్పనిసరిగా వెరిఫికేషన్ లో పాల్గొనడంతో పాటు పార్టీ పోర్టల్ లో ప్రతిరోజు వివరాలు నమోదు చేయాలన్నారు. నియోజక వర్గంలో అధిక సంఖ్యలో డబుల్ ఎంట్రీలు ఉన్నాయని, వాట న్నిటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాగేశ్వరరావు సూచించారు. చనిపోయిన ఓట్లు, డబుల్ ఎంట్రీలు, సవరణలు, కొత్త ఓట్లు చేర్చడం వంటి పలు అంశాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిం చారు. ఎన్నికల సమీపి స్తున్నందున రాబో యే నాలుగైదు నెల లు అత్యంత కీలకమని, నాయ కులు సమిష్టిగా పని చేసే రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ నాదెళ్ల వెంకట సుబ్బారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, బొల్లినేని నాగేశ్వరరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, పోలు బోయిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమోహన్, సుదర్శి శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌చారిలు, బూత్ లెవెల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయులు

- గ్రామ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న బ్రహ్మారెడ్డి కుమారులు
- రూ.1కోటి 4 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని పోలినేని చెరువు గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, ప్రజానేత యాళ్ల బ్రహ్మారెడ్డి తనయులు తండ్రికి తగిన వారసులుగా నిరంతరం గ్రామ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతూ తండ్రి పేరు నిలబెడుతున్నారు. ఈ క్రమంలో బ్రహ్మారెడ్డి లేని లోటును తీరుస్తూ గత నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో ప్రజలు ఏ చిన్న సమస్య సమస్య తలెత్తినా వెనువెంటనే స్పందిస్తూ ముఖ్యంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో దశాబ్దాలుగా గ్రామస్తుల కోరికను నెరవేరుస్తూ ఏఎంసీ నిధులు 1కోటి 4 లక్షల రూపాయల నిర్మాణంతో చుండి నుండి పోలినేని చెరువు గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం జరగటంతో ప్రజలు బ్రహ్మారెడ్డి కుమారులను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు ఈ విధంగానే భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి బ్రహ్మారెడ్డి తనయులు యాళ్ల శివకుమార్ రెడ్డి, యాళ్ల హరి బ్రహ్మారెడ్డి, యాళ్ల కిషోర్ రెడ్డిలు ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నారు.

చంద్రబాబు నాయుడు నెల్లూరు టూర్ అట్టర్ ప్లాప్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: టిడిపి అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణ పై నెల్లూరు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ విమర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నెల్లూరు పర్యటన పూర్తి అట్టర్ ప్లాప్ అయిందని ప్రతిపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి నెల్లూరు నగరానికి విచ్చేస్తే చెడి చప్పుడు లేకుండా కనీసం నగరంలోని ప్రజలు కూడా తెలియకుండా తన కార్యక్రమాన్ని ముగించి వెళ్లాడని, అందుకు కారణం నెల్లూరు జిల్లా వైసీపీ అడ్డాఅని మరోసారి నెల్లూరు జిల్లా మొత్తం క్లీన్ సీట్ చేయ బోతున్నామన్నారు. ఎంత మంది కలిసి వచ్చినా జగన్‌మోహన్ రెడ్డిని ఏమీ చేయలేరని, ఈ సారి ప్రజలు ఒక్కొక్కరిని ఒక్కొక్క దిక్కున పంపిస్తారన్నారు. 2024లో జగన్‌మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కాబోతున్నారని, చంద్రబాబు నాయుడు ఇంటికి వెళుతున్నాడన్నారు. ఇది రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం అని ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. టిడిపి నాయకులు, మాజీ మంత్రి నారాయణ పై అనిల్ కుమార్ యాదవ్ ధ్వజ మెత్తారు. మహిళా మహా శక్తి పేరుతో డ్రామాలు ఎందుకు? టిడిపి నేత కుటుంబానికి చెందిన ఓ మహిళ గత వారం రోజులుగా అనేక ఆరోపణలు చేస్తోందని, టీడీపీ నేత నీచమైన చరిత్రను బయట పెట్టిందన్నారు. దీనిపై టీడీపీ మహిళలు మహిళల మహాశక్తిలో ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఏ ముఖం చూపిస్తారు? టిడిపి నాయకుడు నివాసంలోనే మహిళలకు రక్షణ లేకుంటే ఇక రాష్ట్రంలో మహిళలకు ఎలా రక్షణ కల్పిస్తారు? మహిళా శక్తి పేరుతో టిడిపి చేస్తున్న డ్రామాలు అందరూ చూస్తున్నారన్నారు. టిడిపికి చెందిన ముఖ్య నేత ఇంట్లో మనిషి గత వారం రోజుల నుంచి అతను ఎంత నీచుడో తన బాధని చెప్పుకుంటుంటే కనీస స్పందించని టిడిపి జనసేన నాయకులు మహిళా మహా శక్తి పేరుతో మీకు అండగా ఉంటాం అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిడిపి ముఖ్య నేత ఇంట్లో ఆడ వారికి రక్షణ లేకుంటే ఇంక బయట వారికి ఏముంటుంది? అని ప్రశ్నించారు. ఇంట్లో ఆడవారికి న్యాయం చేయని వారు బయట ఏం చేస్తారు? అని అనిల్ కుమార్ యాదవ్ టిడిపి నాయకుల పై ధ్వజమెత్తారు.